## కాంగ్రెస్ అధికారంలో ఉంటే అన్ని వర్గాలకు మేలు

### పిసిసి డెలిగేట్ మాదాడి జస్వంత్‌రెడ్డి

**కొండపాక, మే 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండపాక మండలంలో పర్యటించారు. అనంతరం మర్పడ్గలో ఇటీవల్ల పాటు కాటుతో మృతి చెందిన ఆకారం కనకవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంగా ఉండాలని సూచిస్తూ రూ॥ 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని, పేదల కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రవీంద్రనగర్ ఉప సర్పంచ్ మంద కొమురయ్య, సీనియర్ నాయకుడు గజ్వేల్ సుదర్శన్, లగిశెట్టి అంజనేయులు, అస్గర్, శ్రావణ్, అకారం శ్రీనివాస్, వల్లంగల్ల మల్లేశం, పోన్నాల మల్లయ్య, భక్తి భాస్కర్, బాల్‌నర్సయ్య, దబ్బెట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ముగిసిన యోగ మహోత్సవాలు

**సిద్దిపేట రూరల్, మే 21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత మూడు రోజులు సాగిన యోగ మహోత్సవం అదివారంతో ముగిసింది. శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నెస్ అధ్వర్యంలో యోగ ఉత్సవాలను నిర్వహించారు. ప్రతి రోజు రెండు వేల మంది యోగ, ధ్యానం ప్రక్రియలో పాల్గొన్నారు. చివరి రోజు యోగ, ధాన్యం, ప్రాణాయామం నిర్వహించారు. శిక్షకుల పర్యవేక్షణలో అసనాలు అచరించారు. మరో వైపు బిపి, షుగర్, ఊబకాయం లాంటి వాటి నియంత్రణ కోసం ప్రత్యేకంగా అసనాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ విధిగా యోగ, ధ్యానం చేయాలన్నారు. ఈ సందర్భంగా అసనాలు వేసిన వారికి నిర్వాహకులు బలవర్ధకమైన అహారం అందించారు. కార్యక్రమంలో శిక్షకులు నీలిమ, మహిత, రామచంద్ర, హార్ట్ ఫుల్ సంస్థ ప్రతినిధులు స్వరూప, ప్రతిమ, నగేష్, లక్ష్మణ్‌చారి, భారతి, భాగ్యలక్ష్మి, మాధవి, మంగ, బొందయ్య, జ్యోతి, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, మే 21, ప్రభాతవార్త:**

జిల్లాస్థాయిలో ఈనెల 22 నుంచి 24 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 22 నుండి 24 వరకు జిల్లాస్థాయిలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో, ఫుట్ బాల్ క్రీడల నిర్వహణకు ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆయా క్రీడల సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మే 22న సీఎం కప్ క్రీడల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విచ్చేసి క్రీడాపోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు క్రీడలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా క్రీడా ప్రాంగణం ఆవరణలో 108 వాహనాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు మెడికల్ కిట్, ఓఆర్ఎస్ పాకెట్స్‌తో వైద్య సిబ్బందిని ఏర్పాటుచేశామని తెలిపారు. అదేవిధంగా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా క్రీడల్లో పాల్గొను క్రీడాకారులు గెలుపు లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో ఆడాలని సూచించారు. ఆయా కమిటీలు తమ తమ విధులు పకడ్బందీగా నిర్వహించేలా పూర్తి స్థాయి పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

### రైతులకు ఇబ్బంది కలగకుండా ఆదివారం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగాలి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, మే 21 ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బంది కలగకుండా ఆదివారం కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. శనివారం మండల ప్రత్యేకాధికారులు, ఆర్డీవోలు, అధికారులతో ఏర్పాటు చేసిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, కేంద్రం నిర్వాహకులు తమకు కేటాయించిన కేంద్రాలలో ఆదివారం కూడా కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా విధుల నిర్వహించాలన్నారు. ధాన్యం తూకం వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించి 24 గంటల్లోగా దించుకునేలా తహశీల్దార్లు, గిర్దావర్లు, సూపర్‌వైజర్ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు వచ్చే ధాన్యానికి కూడా ప్రధాన్యాతనిస్తూ దించుకునేలా చూడాలన్నారు. అదేవిధంగా భారత ఆహార సంస్థకు పెండింగ్ ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను లక్ష్యం మేరకు ఈ నెలాఖరు వరకు తరలించేలా రోజువారి లక్ష్యాన్ని చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఆర్డీవోలకు ఆదేశాలిచ్చామని, రోజు వారి సీఎంఆర్ పెట్టేలా చూడాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్‌వో శ్రీనివాస్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన మల్లికార్జునస్వామి ఆలయం



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం

**గుమ్మడిదల, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీమల్లికార్జునస్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆదివారం గంగకు వెళ్లడంతో పాటు బ్రహ్మోత్సవాలు ప్రారంభోత్సవం, సోమవారం మల్లికార్జున స్వామి వారి కళ్యాణం, అన్న సంతార్పణ, ఒగ్గు కథలు భక్తులను ఆకర్షించే విధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో నల్లవల్లి చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన స్వాగత తోరణం కమాన్ ప్రారంభానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### ఎంపి ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే హక్కు శ్రీనివాస్‌రెడ్డికి లేదు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, మే 21, ప్రభాతవార్త :** మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి లేదని కో-అప్షన్ సభ్యులు హైమద్ అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామంలో అదివారం అయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం పేదలకు ఒరిగిందేమిలేదన్నారు. చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. సిఎం కెసిఆర్ అందిస్తున్న పథకాలను పేదలకు దరి చేరుస్తున్న ఘనత ప్రభాకర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అత్మగౌరవ యాత్ర పేరిట చెరుకు శ్రీనివాస్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేదిలేదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ప్రసాద్, అన్నమయ్య, ప్రభాకర్‌చారి, ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి, రమేష్, మల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**కంగ్టి, మే 21, ప్రభాతవార్త:** ఈ నెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు కొనసాగనున్నట్లు ఎంపిడిఓ ముజాఫరోద్దిన్ పేర్కొన్నారు. సంగారెడ్డిలో జిల్లా స్థాయి పోటీలను 22న సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో జరిగిని క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. ఇదిలా ఉండగా మండల నుంచి జిల్లా స్థాయి పోటీల్లో తలపడే కబడ్డీ జట్టుకు ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి కబడ్డీ కిట్‌ను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పదేళ్ల కాలంలో వందేళ్ల అభివృద్ధి

**సిద్దిపేట అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం.. విద్యార్థి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి**

**పసికందు నుంచి పండు ముసలి వరకు పథకాలు ఇస్తున్నాం : మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పదేళ్ల కాలంలో వందేళ్ల అభివృద్ధిని ప్రజల కళ్ల ముందు ఉంచామని.. సిద్దిపేట అభివృద్ధిలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో అదివారం సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పసి కందు నుంచి పండు ముసలి వరకు పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వామన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో అధ్యయన కేంద్రంగా ప్రగతికి ప్రయోగశాలగా మారిందన్నారు. ప్రతి పల్లెకు..ప్రతి ఇంటికి అభివృద్ధి పనులను తెలియజేసే బాధ్యత విద్యార్థి విభాగం నాయకులదేనని తెలిపారు. పల్లె పల్లెలో విద్యార్థి విభాగం ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గం విద్యాల యాలకు నిలయంగా మారిపోయిందన్నారు. సిద్దిపేట లో జరిగిన అభివృద్ధిని ప్రతి పల్లెకు వెళ్లి ప్రజలకు వివ రించాలన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, పార్టీ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్‌విజిల్లా అధ్యక్షుడు మెరుగు మహేష్, నాయకులు శ్యామ్ యాదవ్, రాంమోహన్, మహిపాల్‌గౌడ్, అన్ని మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు, బిఆర్ఎస్‌వి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**బురుజు మైసమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లిలో నిర్వహిస్తున్న బురుజు మైసమ్మ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలలో ఆదివారం మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాగా మంత్రిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆరే ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో మంత్రి హరీష్‌రావు పాల్గొని నూతన వధూవరులను అశీర్వదించారు.



రాజీవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

**సిద్దిపేట రూరల్, మే 21, ప్రభాతవార్త:** స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో నడుచుకుంటూ ఆయన అశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, నాయకులు నాయిని నర్సింహారెడ్డి, గంప మహేందర్‌రావు అన్నారు. సిద్దిపేటలో అదివారం రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పొన్నాల శివారులోని రాజీవ్ రహదారి సమీపంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో అర్థిక సంస్కరణలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాస అంజయ్య, మార్క సతీష్, బిక్షపతి, రాగుల కనకయ్య, మెరుగు రాజు, రజినీ, స్రవంతి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**టిపిసిసి ఆధ్వర్యంలో...**




రాజీవ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న హరికృష్ణ

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించి..నిరుపేదలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా అదివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పొన్నాల శివారులోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబేష్, అంజిరెడ్డి, మున్నా, వాహబ్, మహేందర్, రాజేశంగౌడ్, శివ, అనిల్, అజ్మత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విగ్రహ పునఃప్రతిష్ట ఉత్సవాలు

**పాపన్నపేట, మే 21, ప్రభాతవార్త:**

ఈ నెల 22వ తారీఖు నుంచి 26వ తారీఖు వరకు మండలంలోని నాగుసానిపల్లి గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ పున: ప్రతిష్ట ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటి బాధ్యులు గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఉత్సవాలు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు. 22న గణపతి పూజా, పుణ్యావాచనం, 23న స్థాపిత దేవత పూజలు, 24న మూల మంత్రం శ్రీశ్రీ మాదవానంద సరస్వతి స్వామిచే యంత్ర పూజ, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలు ఉంటాయన్నారు. 25న విశేషాభిషేకం, 26న కళ్యాణ మహోత్సవం, సాయంత్రం బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

## యూత్ కాంపిటేషన్ పోస్టర్ ఆవిష్కరణ



యూత్ కాంపిటేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ శ్రేణుల దృశ్యం

**జహీరాబాద్, మే 21, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ యూత్ కాంపిటేషన్ పోస్టర్‌ను ఆదివారం పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోని ఎంపిపి అధ్యక్షులు క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా యువతకు రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంటిటేషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన ఆసక్తి ఉన్న యువత జూన్ 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో 7661899899కు కాల్ చేసి తమ ధరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జూన్ 2న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ ప్లీజ్ కాంపిటీషన్ పరీక్ష నిర్వహిస్తారన్నారు. పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుతులు అందచేయడం జరుగుతుందని, 40 మందికి ప్రోత్సాహక బహుమతులు సైతం అందచేస్తారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక మహిళలకు స్కూటీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గిరిధర్‌రెడ్డి, పి నర్సింహారెడ్డి, హనుమంతరావు ఆపటిల్, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్, వినలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### భూమిని ఆక్రమించుకుని గుడిసె వేసి బెదిరింపులు ....!?

**-న్యాయం చేయాలంటూ వేడుకోలు-భూ యజమాని బొల్లి రవీందర్**

**హుస్నాబాద్, మే 21, ప్రభాతవార్త :** పదకొండేళ్ల క్రితం తాను కొనుగోలు చేసిన వివేషన స్థలంలో సమీప కుటుంబీకుడు అయిన జల్లిక సంపత్ అనే వ్యక్తి తాను కొనుగోలు చేసుకున్న భూమిని కబ్జా చేసుకుని అందులో గుడిసె నిర్మించి దౌర్జన్యంకు పాల్పడుతున్నాడని అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన బొల్లి రవిందర్ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయంపై తనకు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ సిద్దిపేట పోలీసకమిషనరేట్‌లో ఫిర్యాదు చేస్తూ ఇదే విషయంపై శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌ను కలిసి న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.ఈ విషయంపై ఆరాతీస్తే ఇట్టి భూమి విషయంలో గతంలోనే కోర్టులో వివాదం ఉందని జల్లిక సంపత్ దొంగ డాక్యుమెంట్లు సృష్టించుకుని ఈ స్థలాన్ని కబ్జా చేసుకునేందుకు యత్నిస్తున్నాడని బొల్లి రవిందర్ ఆరోపిస్తున్నారు. తాను భూయజమాని అయిన గబ్బెట శ్రీనివాసరావు నుండి సాదాబైనామా ద్వార భూమిని కొనుగోలు చేశానని అనంతరం ఈ భూమి విషయంలో తగాదా తలెత్తడంతో శ్రీనివారావు కుమారుడైన కుమారుడైన రాధాకిషన్‌రావు నుండి పురోక్తునామా రాయించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని బొల్లి రవిందర్ వివరిస్తున్నారు.ఈ స్థలం విషయంలో కబ్జా చేయడమే కాకుండా రాత్రి వేళల్లో జల్లిక సంపత్ తనకు చెందిన భూమిలో తడుకలు నిర్మించిన విషయంగా ప్రశ్నిస్తే తనపై దాడికి యత్నిస్తున్నాడని అక్కన్నపేట పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఇట్టి భూమిని సంపత్ తనపరం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఇతర తతంగాలను చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బొల్లి రవిందర్ శాసనసభ్యులు సతీష్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చి తనకు న్యాయం చేయల్సిందిగా వేడుకుంటున్నాడు.

### పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 21, ప్రభాతవార్త:** మండల పరిధి కొర్విపల్లి గ్రామానికి చెందిన యాదగిరి, కలమ్మ కుమార్తె మహేశ్వరి వివాహానికి మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజింగ్ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు పుస్తె మట్టెలను పంపగా ఆదివారం సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయమ్మ, సుధాకర్, యాదగిరి, రామమ్మ, భానుకుమార్, భూమయ్య పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**శివ్వంపేట, మే 21 ప్రభాతవార్త:**

జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా పనిచేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శివ్వంపేట మండలంలో ఆదివారం కలెక్టర్ రాజర్షిషా మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణతో కలిసి వివిధ గ్రామాల్లో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. శివ్వంపేట మండల కేంద్రం శివారులో ఓంసాయి వెంకటరమణ రైస్‌మిల్లును, ప్యాక్స్ కేంద్రాన్ని, గోమారం గ్రామంలోని నటరాజ్ రైస్‌మిల్లును, చిన్నగొట్టిముక్కులలోని ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించి త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న ఓంసాయి వెకంటరమణ బాయిల్డ్ రైస్‌మిల్లు యజామాన్యం కూడా వచ్చే ధాన్యాన్ని త్వరితగతిన దించుకొని లారీలను వెంటనే పంపిస్తే తిరిగి లోడ్ చేసి పంపడానికి వీలుంటుందని రైస్‌మిల్లు ప్రధాన యజమాని పులిమామిడి శ్రీనివాస్‌గుప్తకు సూచించారు. ఆదివారం కూడా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇప్పటి వరకు జిల్లాలో లక్షన్నర టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 24 గంటల్లో ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేసుకోవాలని, తద్వారా కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందని కలెక్టర్ అన్నారు. భారత ఆహార సంస్థకు పెండింగ్ ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను నెలాఖరు వరకు అందించేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. రోజు వారి లక్ష్యం మేరకు సనత్‌నగర్‌లోని ఎఫ్‌సీఐకి ధాన్యాన్ని తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసచారి, మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



రైస్‌మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా



నకిలీ వ్యాపారిపై ఫిర్యాదు చేస్తున్న ఏఓ అనిత

## అనుమతులు లేకుండా ఎరువుల దుకాణం

**- రూ. 3 కోట్ల విలువైన విత్తనాలు, మందులు సీజ్**

**-నకిలీ వ్యాపారి ఉదయ్‌కుమార్ జైన్‌పై కేసు నమోదు**

**సదాశివపేట, మే 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా అన్నదాతలను దగాచేస్తూ నిర్వహిస్తున్న ఎరువుల, మందుల (సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్)పై వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించి 2 కోట్ల 83 లక్షల 38 వేల 685 రూపాయల విలువగల నకిలీ విత్తనాలు, క్రిమి సంహారక మందులను సీజ్ చేశారు. వ్యవసాయ అధికారి అనిత ఫిర్యాదు మేరకు సదాశివపేట పోలీసులు బాధితుడు ఉదయ్‌కుమార్ జైన్ (52)పై వేరు వేరుగా రెండు కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... సంగారెడ్డి జిల్లా సదాశవపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఉదయ్‌కుమార్ జైన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను మండలంలోని ఆత్మకూరు, పొట్టిపల్లి గ్రామాల్లో విక్రయిస్తున్నాడు. కాలపరిమితి ముగిసిన విత్తనాలు, మందులను అమ్మడంతో రైతులు వాటిని కొని పంట సాగు చేయడంతో ఆర్థికంగా నష్టాలకు లోనయినారు. ఆయా గ్రామాల్లో నకిలీ వ్యాపారి నకిలీ విత్తలను, మందులను అమ్ముతూ రైతులను దగా చేస్తున్నాడన్న విషయాన్ని ప్రభాతవార్త వెలగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే.

## వాహనాలకు మంటపెట్టిన గుర్తు తెలియని వ్యక్తి

**-4 ద్విచక్ర వాహనాలు, ఇన్నోవా కారు దగ్ధం**



కాలిపోయిన వాహనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 21, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 4 ద్విచక్ర వాహనాలను, ఇన్నోవా కారులను దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కాలిపోయిన వాహనాలను పరిశీలించి బాధితులను పరామర్శించారు. వాహనాలను దగ్ధం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించారు. బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్‌యాదవ్ ఉన్నారు.

## మాచిరెడ్డిపల్లిలో యువకుడి దారుణ హత్య

**జహీరాబాద్(కోహీర్), మే 21, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో జహీరాబాద్‌కు చెందిన యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం రాత్రికి చోటుచేసుకుంది. కోహీర్ పోలీసుల కథనం ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌కు చెందిన కటికే శ్రీకాంత్ (30) తన స్నేహితుల ఆహ్వానం మేరకు మాచిరెడ్డిపల్లికి వెళ్లి విందులో భాగంగా మధ్యం సేవించారన్నారు. మధ్యం మత్తులో పాత సంఘటనలను గుర్తు చేసుకుని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మాటా మాటా పెరిగి శ్రీకాంత్‌ను స్నేహితులు బీర్ సీసాతో పొడిచి హత్య చేశారన్నారు. విషయం తెలుసుకున్న కోహీర్ ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హత్యకు కారకులైన వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ వివరించారు.

## డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ..తప్పిన పెను ప్రమాదం



కుసంబినగర్ వద్ద జాతీయ రహదారిపై డివైడర్‌పైకి దూసుకెళ్లి లారీ

**అల్లాదుర్గం, మే 21 ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కుసంబినగర్ వద్ద జాతీయ రహదారి 161పై అదుపుతప్పి లారీ డివైడర్‌పైకి దూసుకెళ్లింది. నాందేడ్ నుండి హైదరాబాద్‌కు సోయా లోడ్‌తో వెళ్తున్న లారీ ఆదివారం ఉదయం 4 గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో ఈ సంఘటన జరిగింది. డ్రైవర్, క్లీనర్‌లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆ సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డివైడర్ ధ్వసం కాగా లారీ ముందుభాగం డివైడర్‌పై ఇరుక్కుపోవడంతో డ్రైవర్, క్లీనర్‌లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**కొండపాక, మే 21, ప్రభాతవార్త :** ఆదివారం టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ హైదరాబాద్ నుండి పెద్దపల్లి వెళ్తున్న క్రమంలో ఉమ్మడి కొండపాక బిఆర్ఎస్ నాయకులు దుద్దెడలో ఆపి కలిసి పూల బొకె అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మల్లమారి రవీందర్, ఆత్మ కమిటీ చైరెక్టర్ సున్నం భాస్కర్, యూత్ అధ్యక్షడు చిక్కుడు భాను, నాయకులు పల్లె బాబు, కెమ్మసారం శ్యామ్, బస్వరాజ్ నవీన్ చందు, దారగోని నవీన్ రాకేష్, గుర్రాల రాజు, నెతి గణేష్, వినయ్, సాదుపల్లి కననసేల, ఏర్పుల బాల్‌రాజు, భూములు, బాల్‌నారాయణ పాల్గొన్నారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కలిసిన కొండపాక నాయకులు

## "బ్రహ్మణ సముదాయం" ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు

**భాగ్యనగర అర్చక పురోహిత సంఘం పిలుపు**

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: ఈనెల 31న కోకాపేట్ సమీపంలోని గోపనపల్లిలో 6ఎకరాలల్లో 12కోట్ల నిధులతో నిర్మించిన "బ్రాహ్మణ సముదాయం" ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం పిలుపునిచ్చింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ సముదాయాన్ని నిర్మించి బ్రహ్మణ సమాజానికి అకింతం చేయబోతున్న సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటివరకు బ్రాహ్మణులకు ఏప్రభుత్వం చేయలేని పనిని సిఎం కెసిఆర్ చేశాడన్నారు. ఈకార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి బ్రాహ్మణులు వేలాదిగా తరలివచ్చి విజయతవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దోర్బల జగన్మోహనశర్మ, మెటుపల్లి లక్ష్మణమూర్తి, శివలింగేశ్వర శర్మ, మండవ మధుసూధన్‌శర్మ, శ్రీరామదాసు రిపుంజయ శర్మ, భార్గవాచార్యులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే.. చెట్టు కూలి కారు ధ్వంసం


కూలిపోయిన చెట్టును పరిక్షిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లో అధికారుల నిర్లక్ష్యం వల్లనే చెట్టు కూలిపోయి కారుమీద పడటంతోనే ధ్వంసం అయిందని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ తెలిపారు. నారాయణగూడ వైఎంసిఎ వద్ద ఒక చెట్టు ప్రమాదకర స్థితిలో ఉందని గత కొన్ని రోజుల క్రితం హార్టికల్చర్ అధికారులకు ఫోన్ చేసి, ఫోటోలు వాట్స్‌ఫ్ పెట్టి త్వరగా చెట్టును తొలగించాలని చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. కాగా శనివారం అధికారులు భాస్కర్, ఫాయాజ్ ఆ చెట్టువద్దకు వచ్చి దీనిని తొలగించాలంటే పెద్ద ప్రోసిజర్ ఉంటుందని ఉన్నతాధికారులకు ఒక లేఖ ఇవ్వవలసి ఉంటుందని చెప్పి వెళ్ళిపోయారని ఆమె తెలిపారు. ఆదివారం నాడు చూస్తే చెట్టు కారుమీద పడి ధ్వంసం అయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఫిర్యాదు చేసినప్పుడే చెట్టును తొలగించి ఉంటే కారు ధ్వంసం అయ్యేదికాదన్నారు. అదృష్టవ శాత్తు చెట్టుకింద మనుషులు ఎవరు లేకపోవడం కొంతమేరకు మంచిదైందని, లేకపోతే ప్రమాదం జరిగి ఉండేదన్నారు.

## నేడు భాగ్యరెడ్డి వర్మ జయంతి సభ

సైఫాబాద్, మే 21 ప్రభాతవార్త: దళిత ఉద్యమ వైతాళికుడు, గొప్ప సంఘ సంస్కర్త శ్రీభాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సోమవారం సాయంత్రం సాయంత్రం రవీంద్రభారతిలో జరుగుతుందని ఉత్సవ నిర్వహణ కమిటి సహాయ కార్యదర్శి మాదరి శ్రీలతగౌతమ్, సభ్యుడు గనుమల జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ జయంతి సభలో ముఖ్య అతిధిగా సిఎం కెసిఆర్ పాల్గొంటారని, అలాగే కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేస్తారని, అతిధులుగా జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, విశిష్ట అతిధులుగా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొం టారని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్మ సమాజానికి అందించిన విశేషమైన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రోత్సాహమివ్వాలి


జాతీయ సదస్సులో సామాజిక సంక్షేమ శాఖ మంత్రి గోయేల్ చేతుల మీదుగా ఆవార్డును అందుకుంటున్న మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ

యూసుఫ్‌గూడ, మే 21, ప్రభాతవార్త : నలందా విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ నేషనల్ అచీవర్స్ రికగ్నైషన్ ఫోరమ్ (ఎన్ఏఆర్ఎఫ్) ప్రతి ష్టాత్మక అవార్డును అందుకున్నారు. దేశ రాజదాని ఢిల్లీలో ఇటీవల వ్యక్తిగత విజయాలు, మేధో శ్రేష్టత, జాతీయ అభివృద్ధి తదితర అంశాలపై నేషనల్ ఆచీవర్స్ రికగ్నైషన్ ఫారమ్ నిర్వహించిన జాతీయ సదస్సులో సూర్యనారాయణ కాశ్యప్ వర్మకు ఈ అవార్డును నిర్వాహకులు అందజేశారు.ఈ ఫారమ్ విజ్ఞానం శ్రేష్టత యొక్క భారతీయ విలువలలో లోతుగా పాతుకుపోయింది.వివిధ రంగాలలో గణనీయమైన కృషి, చేసిన అసాధారణ వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్ఎఆర్ఎఫ్‌లో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అచీవర్స్ అవార్డ్ ఫర్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అనే అంశంలో నాణ్యమైన విద్యను అందించడం, సమగ్రాభివృద్దిని పెంపొందించడం, అదేవిధంగా విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రేరేపించడంలో సూర్యనారాయణ కాశ్యప్‌వర్మ యొక్క అసాధారణ కృషితో పాటు, సమర్థవంతమైన నాయకత్వం, నిబద్ధతకు ఈ గుర్తింపు లభించింది. ఢిల్లీ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్ నవాస్ గోయెల్ ఢిల్లీ సామాజిక సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా సూర్యనారాయణ ఈ ఆవారునడను అందుకున్నారు. జాతీయ స్థాయిలో సునీల్ నిర్వహించిన ఈసదస్సులో దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులు పాల్గొనగా హైదరాబాద్ నలందా విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ ఎడ్యుకేషనల్ ఎక్స్‌లెన్స్ విభాగంలో ఈ అవార్డును అందుకోవడం నలంద విద్యాసంస్థలకే గాక, విద్యాసంస్థలన్నింటికీ స్పూర్తిదాయకంగా ఉందని ఈ సందర్భంగా పలువురు విద్యారంగ ప్రముఖులు పేర్కొంటున్నారు. ఈ మేరకు వెంగళరావునగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మాట్లాడుతూ తమ విద్యాసంస్థ డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్‌లో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అచీవర్స్ అవార్డును అందుకోవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. మున్ముందు సూర్యమరెన్నో విశేషమైన విజయాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## యువత అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేయాలి

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: యువకులు భారతరత్న బాబాసాహెబ్ ఆలోచన విధానంలో పనిచేయడంతో పాటు బస్తీ అభివృద్ధికి పాటుపడాలని అంబేద్కర్ యువజన సంఘం సలహాదారులు ఇప్పల రాములు, గొట్టె రమేశ్‌లు తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో యూత్ అసోసియేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాములు, గొట్లె రమేశ్, తాళ్లపల్లి రామక్రిష్ణ, సుంచు రత్నకుమార్, లింగం, పరశరాములుల పర్య వేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి కంసాని బాబు, పాను గంటి నర్సింగ్, కొంకటి బాబు, ఉపాధ్యక్ష పదవికి రాపర్తి శివకుమార్ (జూలు), గుర్రం అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా సుంచు క్రాంతికుమార్, గొట్టె రఘు, శివకుమార్‌లు పోటీ పడగా కంంసాని బాబు,అధ్యక్షులుగా రాపర్తి శివకుమార్, ఉపాధ్యక్షులు గా, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా సుంచు క్రాంతికుమార్‌లు గెలు పొందారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా దుద్దెడ ఆశీర్వాదం, సంయుక్త కార్యదర్శి మోతె ప్రశాంత్, కోశాధికారిగా మన్నె రవికుమార్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేశ్ ప్రకటించారు.

## ఉచితంగా వైద్యం అందించడం అనితరసాధ్యం


నాగేశ్వరరావుకు రెండు ప్రపంచ రికార్డులను అందజేస్తున్న చెల్లప్ప, సతీష్‌చంద్ర

రవీంద్రభారతి, మే 21 ప్రభాతవార్త : ప్రజాసేవలో నిరంతర, నిర్విరామ సేవలందిస్తూ ప్రముఖంగా తన వైద్యవృత్తి ద్వారా ప్రజారోగ్యం కాపాడుతున్న ప్రముఖ దంతవైద్యుడు డా. ఓ.నాగేశ్వరరావు నిజంగా ఒక కారణజన్ముడేనని సమైక్య ఏపి రాష్ట్ర పూర్వ అదనపు ప్రధాన కార్యదర్శి డా. ఎస్.చెల్లప్ప ప్రశంసించారు. అంతేకాక నేటి సమాజానికి ఎంతో దగ్గరైన యుట్యూబ్‌లో చానల్‌ను ప్రారంభించి అందులో 1008లకుపైగా వీడియోలను అప్‌లోడ్‌చేసి ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందించడం అనితరసాధ్యం హర్షదాయకమని అభినందిస్తూ ప్రపంచ రికార్డులతో సత్కరించడం ఎంతో సబబుగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ఆదర్శ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. రావుస్ డెంటల్ (తెలుగు) యుట్యూబ్ ఛానల్‌లో 1008 వీడియోలను విజయవంతంగా అప్‌లోడ్ చేసినందుకుగాను ప్రముఖ దంతవైద్యుడు, డా. ఓ.ఎస్.రావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. ఓ.నాగేశ్వరరావును ఇంటర్నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ డా. ఎం.విజయలక్ష్మిలు నమోదు చేసిన రికార్డులను అందించారు.

## కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : గజ్జెల నాగేశ్


5వ వార్డు గాంధీ నగర్ బస్తీ బాటలో ప్రజా సమస్యలు తెలు సుకుంటున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్,మే 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డు గాంధీ నగర్‌లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బస్తీలో ఇంటింటికి తిరుగుతూ అప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు గంట రాజు, లింగయ్య, గుమ్మడి యాదగిరి, అశోక్, సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, నిత్య, నాగేశ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : కార్పొరేటర్ లింగాని


అడ్డగుట్టలో రూ.10లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, మే 21 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో దశాల వారిగా అబివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లోని జిఎం. అంజయ్య వెనుక భాగంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి డిజిఎం.క్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, పెండెం మనోహార్, సత్తయ్య గౌడ్, వసంత, పొన్నాల రాజు, ప్రవీణ్, మల్లేశ్, గౌస్, మహ్మద్, నర్సింగ్, ఇస్మయిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఒయు ఇన్స్‌పెక్టర్‌కు సన్మానం



ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న గండి కోట ఆనంద్‌కుమార్

తార్నాక, మే 21 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ స్థానిక మాణికేశ్వరీగన్ బస్తీవాసులు సీనియర్ నాయకులు గండికోట ఆనంద్ కుమార్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గండికోట ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సుదీర్గంగా పనిచేసిన ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్ ప్రజలతో మమేకమై వారి కష్టాలను చట్టపరిధిలో పరిష్కరించేవారని అందరితో స్నేహంగా ఉండేవారని గుర్తు చేశారు. బస్తీలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల పరి రక్షణకు నిరంతరం చర్యలు తీసుకునేవారని కొనియాడారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్‌గా చంద్రశేఖర్‌రెడ్డి


ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న స్విమ్మింగ్ నాయకులు

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కోకాపేట్ గ్రామానికి చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఆదివారం ఆయనకు స్విమ్మింగ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) ప్రతినిధులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ క్రీడలో భారత కీర్తి ప్రతిష్టలను పెంచేందుకు శక్తివంచన లేకుండా కష్ట పడుతానని స్పష్టం చేశారు. తాను సరదాగా స్విమ్మింగ్‌కు వెళ్లి, నిత్య సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని త్రివర్ణపతాకాన్ని రెపరెపలాడించానని తెలిపారు. స్విమ్మింగ్‌లో నిష్ణాతులైన మాస్టర్ల ద్వారా మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో మన క్రీడాకారులు భారత్‌కు పసిడి పతకాలను తెచ్చే విధంగా కష్టపడుతామన్నారు. నాపై నమ్మకం ఉంచి భారత సిమ్మింగ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన బాధ్యతకు వందశాతం న్యాయం చేస్తానని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గండిపేట మండలం, రాజేంద్రనగర్ నియోజకవర్గం, రంగారెడ్డికి చెందిన రాజకీయ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. లేటు వయసులో స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పసిడి పతకాలు తీసుకు వచ్చి భారతదేశం కీర్తిని పెంచారని, ఆయన హయాంలో మరింత మంది స్విమ్మర్లు పసిడి పతకాలు సాధించాలని ఆశిస్తున్నామని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయి, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, సీనియర్ టీఆర్ఎస్ నేత నీలేష్ దూబే పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు మాతృవియోగం

చిక్కడపల్లి, మే 21 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నేత రూపుల జయదేవ్‌కి మాతృవియోగం జరిగింది. జయదేవ్ మాతృమూర్తి రూపుల శాంతమ్మ(94) శనివారం రాత్రి మరణించారు. ఆమె మరణవార్తను తెలుసుకున్న వెంటనే ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నగర బిఆర్ఎస్ నేత ఎంఎన్.శ్రీనివాసరావు, యువనేత ముఠాజైసింహా, పార్టీ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, ఆర్.వివేక్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవకర్గం కార్యదర్శి బి.వెంకటస్వామిగౌడ్ తదితరులు శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి జయదేవ్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య అంబర్‌పేట స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. స్థానిక నాయకులు, పెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావునగర్ బస్తీ సమస్యలు త్వరలో పరిష్కారం


పద్మారావునగర్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, మే 21 ప్రభాతవార్త : బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిం చనున్నట్లు బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. బన్సీ లాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారావునగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పద్మారావునగర్‌లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. త్వరలోనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడతాయని చెప్పారు. ఈ కార్యాక్రమంలో నేతలు వెంకటేషన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరిచారి, సాయి, తిరుపతి, నరసింహా, దుర్గా, అరుణ, శ్యామ్ ఇతర నేతలు పాల్గొన్నారు.


బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బండిరమేష్‌ను కలిసిన సి.హెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

## అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు

బేగంబజార్,మే21ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు.ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈకార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌అగర్వాల్,సంజయ్, మురళీ, నరేందర్, ఖలీం, నహీం, మాజీద్ పాల్గొన్నారు.


భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తా వద్ద పాదచారులకు మజ్జిగా అందచేస్తున్న అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

## మత్స్య పారిశ్రామిక సహకార ఫెడరేషన్ పదవి గంగపుత్రులకే ఇవ్వాలి

### గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న వివిధ గంగపుత్ర సంఘాల నాయకులు

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: మత్స్యపారిశ్రామిక సహకార ఫెడరేషన్ పదవిని గంగపుత్రులకే ఇవ్వాలని గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైతన్య సమితి అధ్యక్షులు మంగినపల్లి శంకర్ గంగపుత్ర, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడవ శ్రీహరిగంగపుత్ర, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధన్‌రాజ్ గంగపుత్ర తదితరులు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఏడుసంవత్సరాల నుంచి గంగపుత్రుల కులవృత్తిని విధ్వంసం చేస్తుండటంతో అణచివేత, వివక్షత కారణాలతో బిసిలుగా విలువలను కోల్పతున్నామన్నారు. సనాతనంగా చేపల వేట కులవృత్తిగా గల బెస్త, గూండ్ల గంగపుత్రులంతా మత్స్యకారులుగా తరతరాల నుంచి చేపలవేట అమ్మకం వంటివి కొనసాగిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన సొసైటీ చట్టాల ప్రకారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని, చెరువులు నిండినా..నిండకపోయినా ప్రభుత్వానికి శిస్తు కడుతూ ఆత్మగౌరవంతో జీవనం సాగించేవాళ్లమన్నారు. అయితే తెలంగాణ వచ్చిన తర్వాత గంగపుత్రుల కులవృత్తి విధ్వంసం చేయడంలో భాగంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారిని గంగపుత్రుల కులవృత్తిని దోపిడీ చేయించేందుకు జీవో 6.2016 తీసుకువచ్చి అక్రమంగా తమ సొసైటీలు ముదిరాజ్‌లను చేర్పించారన్నారు. దీంతో తమ వృత్తిని ముదిరాజ్ కులస్తులు కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇటీవల చెరువులవద్దకు చేపలు పట్టడానికి వెళ్తున్న గంగపుత్రులపై ముదిరాజ్ కులస్తులు దాడులకు పాల్పడుతున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల మత్స్య ఫెడరేషన్ చైర్మన్‌గా కూడా ముదిరాజ్ కులస్తులకే కేటాయించి గంగపుత్రులకు తీరని అన్యాయం చేశారని ప్రభుత్వం స్పందించి గంగపుత్రులకే ఫెడరేషన్ పదవి ఇవ్వాలని లేకుంటే సామూహిక నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు గాలి సత్యనారాయణ, హైదరాబాద్ నగర గంగపుత్ర సంఘం చర్క సంగీత గంగపుత్ర, కైరంకొండ నర్సింగ్, పూస నర్సింహ, చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అఫ్జల్‌గంజ్ సిఐగా చిట్టి బుర్రా భాధ్యతల స్వీకరణ



అఫ్జల్‌గంజ్, మే 21ప్రభాతవార్త: శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిట్టి బుర్రా కోరారు. ఇక్కడ సిఐగా కొనసాగిన ఎం.రవీందర్‌రెడ్డిని నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ బదిలీ చేశారు.మహంకాళి పోలీస్‌స్టేషన్ డిఐగా విధులు నిర్వహించిన చిట్టి బుర్రాను అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ నగర పోలీసు కమీషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.2004 బ్యాచ్‌కు చెందిన చిట్టిబుర్రా అఫ్జల్‌గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి భాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

**పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్**


నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దపులి కిషన్, ఉపాధ్యక్షులుగా కట్ట అశోక్ కుమార్, మహ్మద్ అఫ్జల్ షరీఫ్, సూరప్ప, కార్యదర్శిగా మైలారం ప్రదీప్, కోశాధికారిగా సుబ్బ లక్ష్మణ్ సభ్యులుగా విజయ్‌బాబు, అమరేందర్‌రెడ్డి, యాదగిరి లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులందరికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నూరైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కర్నాటక ఎన్నికలలో వలే తెలంగాణను సైతం హస్తగతం చేసుకొని తీరుతామని, తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ యాదవ్, కృష్ణలు మాట్లాడుతూ పార్టీ పెద్దలు మాపై పూర్తి విశ్వాసం ఉంచి మాకీ బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఏ కార్యక్రమాన్ని ఆదేశించినా విజయవతం చేసి తీరుతామని, గడప గడపకు వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరించి ప్రజలను చైతన్య పరుస్తామని స్పష్టం చేశారు. పార్టీని వీడిన నాయకులను మళ్లీ కాంగ్రెస్ గూటికి తీసుకువస్తామని, పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి లంకల పాపిరెడ్డి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ మార్పులకు అనుగుణంగా

## సిలబస్‌లో మార్పులు రావాలి

**ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి**

తార్నాక, మే 21 ప్రభాతవార్త: కార్పొరేట్ ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఉన్నత విధ్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రీ అకాడమియా మీట్..23 సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ విధ్యార్థి కేంద్రీకృ తీమైన సిలబస్‌ను అభివృద్ధి చేయాలని పరిశ్రమ మార్పులు తీసుకురావల్సిన అవశ్యకత గురించి మాట్లాడారు. అనంతరం డిపార్ట్‌మెంట్ హెడ్ సీనియర్ ప్రొ.చెన్నప్ప మాట్లాడుతూ పరిశ్రమ విధ్యాసంస్థలు కలిసి రావాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీబీఓఎస్ ప్రొ. వి.అప్పారావు మాట్లాడుతూ బికాం, ఎంకాంలో మార్పులు తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధిపతి సీనియర్ ప్రొ.వి. అప్పారావు, ప్రొ.ఎం.గంగాధర్, సీఎంఏ విజయ్ క్రియన్ అగస్త్య, సిఏ దెప్పక్ లడ్డా, సీఏ శంకర్ నారాయణ, సీఎస్ అహలధరావు, ప్రొ.ఐ శేఖర్, ప్రొ. జి.నరేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## హీటెక్కిన నగరంపై వర్షం

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: నగరంలో గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపానికి వాతావరణం హీటెక్కిస్తుంది. ఆదివారం ఉదయం, మధ్యాహ్నం వేడిగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత పలు చోట్ల మబ్బులతో వాతావరణం ఆహ్లా దకరంగా మారింది. కొద్దిసేపటికే నగరంలో పలు చోట్ల జల్లులు కురిశాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఎండాకాల పరిస్థితుల నుంచి స్థానికులకు కొంత ఉపశమనం లభించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం సూచన మేరకు రాబోయే రెండు రోజులు నగరంలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా..పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది.


తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సన్మానిస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు రాజు గౌడ్,హంసరాజ్ తదితరులు

## చిన్నారులను అభినందించిన కార్పొరేటర్


సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రెజిమెంటల్ బజార్‌లో అస్రయ్ బాలతేజస్సు సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని సమ్మర్ క్యాంప్‌లో వారు నేర్చుకున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొ న్న చిన్నారులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీరవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

## గ్యాస్ లీకై ఇద్దరికి గాయాలు

నాచారం, మే 21 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఇద్దరికి మంట లంటుకొని గాయాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం. జార్ఖండ్ ప్రాంతానికి చెందిన గులాబ్ సురి(30), శంకర్ సురి(22)లు నాలుగు సంవత్సరాల క్రితం ఉపాదికోసం నగరానికి వచ్చారు. మేడిపల్లి ప్రాంతానికి చెందిన సుధాకర్ వద్ద జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తూ నెల క్రితం నుంచి రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో వాసముంటున్నారు. ఇదిలా ఉండగా వీరి గదిలో నుంచి ఉదయం 6.30 ప్రాంతంలో వంట గ్యాస్ సిలిండర్ వాసన రావడంతో స్థానికులు గ్రహించి గ్యాస్ లీక్ అవుతుందని వెంటనే వారిని అలర్ట్ చేశారు. వారు నిద్రనుంచి మేల్కొని తులుపులు తెరిచి ఉంచారు. కొద్ది సేపటి తరువాత గ్యాస్ వెళ్లిపోయిందనుకొని గ్యాస్ స్టవ్‌ను వెలిగించారు. దీంతో అప్పటికే గదిలో ఉన్న గ్యాస్‌తో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి.


కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

## కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను**

**సిద్దిపేట రూరల్, మే 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీను అన్నారు. జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో కులవృత్తిదారులను ప్రోత్సహిస్తూ లక్షరూపాయాల సహాయం అందజేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని మెల్లామాంబ విగ్రహం వద్ద నర్సాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుమ్మర వృత్తిదారులకు ఆర్థికంగా లక్ష రూపాయాల సహకారం అందిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కులవృత్తిదారులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వానికి, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం నాయకులు నార్లపురం తిరుపతి, రవీందర్, నార్లపురం రాంమోహన్, నెల్లుట్ల విజయ్ కొలిపాక సంపత్, రేణికుంట రమేష్, శనిగరం మహేష్, వర్కోలు రాములు, రాంచంద్రం, దరిపల్లి నాగరాజు, ప్రసన్న, గోవిందారం అజయ్, దరిపల్లి వెంకటేష్, యాసరేని రమేష్, రేణికుంట రాము, తిరుపతి, రాజు, పర్శరాములు, వెంకటేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహావిష్కరణ


నాయకులను శాలువాలతో సన్మానించిన దృశ్యం

**కొండపాక, మే 21,ప్రభాతవార్త :** పెద్దమ్మ తల్లి నూతన విగ్రహవిష్కరణ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రథాప్‌రెడ్డి, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్. ఆదివారం మేదినిపూర్‌లో గత రెండు రోజులగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహో ఉత్సవాల్లో పాల్గొన్నారు. సర్పంచులు తాడెం దశరథం, కనకయ్య, బచ్చలి మహిపాల్, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు అమర్, ఆత్మ కమిటీ సభ్యులు కనకయ్య, తూం మహేందర్, రమేష్‌రెడ్డి, ఎంపిటిసి భూములు గౌడ్, నాయకులు బాలబ్రహ్మం, ఇండ్ల కనక్య్య, కొల రవి, అహ్మద్, పిస్క సాగర్, మాదుసూధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు, బాల్‌నర్సు, ఐలయ్య, బోయిని రాములు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

**హుస్నాబాద్, మే 21, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలో శ్రీ వివేకానంద గురుకుల విద్యాలయంలో 1999-2000ల సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడో పుట్టి పెరిగి ఒకే పాఠశాలలో చదువుకుని 23 ఏండ్ల తర్వాత కలిసిన తమ స్నేహితులను కలుసుకుని మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి విద్యా బుద్ధులు నేర్పిన ప్రధాన ఆచార్యులు చిట్టి గోపాల్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకుని శాలువాలతో సత్కరించారు.

## కురుమలు రాజకీయంగా ఎదగాలి

**కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్ కుర్మా**


కురుమ సంఘం అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, మే 21, ప్రభాతవార్త:** కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్‌కుర్మ పేర్కొన్నారు. మండలంలోని కారముంగి గ్రామంలో కొనసాగుతున్న బీరప్ప ఉత్సవాల్లో ప్రభాకర్‌కుర్మ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు చేరుకున్న ప్రభాకర్‌కుర్మను ఉత్సవ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో కురుమలు ఐక్యంగా ఉంటూ బీరప్ప ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నవనాథ్, ఉపాధ్యక్షులు నర్సింలు, దశరథ్, నాగలిగిద్ద మండల కురుమ సంఘ బాధ్యులు శ్రావణ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను వెంటనే ప్రారంభించాలి

**-ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సావుల ఆదిత్య**

**హుస్నాబాద్, మే 21, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన నూతన డిగ్రీ కళాశాల భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించి వెంటనే ప్రారంభించాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హుస్నాబాద్‌లో 2కోట్ల 25లక్షలతో నిర్మించి 5వ తేదీన మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భవనాన్న సందర్శించకుండానే శిలాపలకాన్ని వేసి ప్రారంభించారని ఎద్దేవా చేశారు. ప్రారంభించి 15 రోజులు దాటుతున్నా కళాశాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోగా కనీసం ఇప్పటివరకు కళాశాలను ప్రార ంభించకపోవడం పిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా కళాశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి కళాశాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర ఉప కార్యదర్శులు రాజేశ్, చరణ్, రాకేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సావుల ఆదిత్య

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



పరిశుభ్రతపై మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, మే 21, ప్రభాతవార్త**

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని 3,15వ వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతీ ఒక్కరు ఇంటి నుండి చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందించే సమయంలో తడి పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని, రోడ్లపై భవన నిర్మాణానికి సంబంధించిన చెత్తను వేయవద్దని ప్రతీ ఒక్కరు తమ వ్యక్తిగత శుభ్రతతో పాటు వరి పరిసరాలను సైతం శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

**త్రిబుల్ ఆర్ సెంటర్లు ప్రారంభించిన రజిత వెంకన్న..**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మూడవ వార్డులో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న త్రిబుల్ ఆర్(రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్) సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ త్రిబుల్ ఆర్ సెంటర్‌లలో ఇండ్లలో రోజుల తరబడి వాడకుండా ఉంటున్న వస్తువులు, పాత్రలు, పుస్తకాలు, బట్టల లాంటి వస్తూలను తీసుకుంటారని ప్రజలకు తెలిజేశారు. తీసుకున్న వస్తూలను రీసైక్లింగ్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుంకె రాజమల్లయ్య, కౌన్సిలర్ స్వర్ణలత, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ ఇంచార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**సిసిరోడ్డు నిర్మాణ పనులు పరిశీలన...**

పట్టణంలోని 3వ వార్డు తెలంగాణ కాంప్లేక్స్‌లో జరుగుతున్న సిసిరోడ్డు పనులను ఆదివారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నాణ్యతతోకూడిన పనులు చేయాలని ఆదేశించారు.

## అపూర్వ సమ్మేళనం

**షాబాద్, మే 21. ప్రభాతవార్త :** షాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంరెడ్డి, జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు, శ్రీదేవి, నర్సింలు, రాఘవేందర్, సుదర్శన్, శ్రీధర్‌రెడ్డి, లింగం, పూర్వ విద్యార్థులు కరుణాకర్‌చారి, మల్లేష్, శివలింగం గౌడ్, పాండు, బబ్బి, రాఘవేందర్, రాజు, అన్వర్, లింగం, శ్రీశై లం, శ్రీకాంత్‌రెడ్డి, తాజొద్దిన్, అరవింద్, నరేష్, విజయలక్ష్మి, రాజ మణి, స్వాతి, వీణ, రాజేశ్వరి, సమిన ఉన్నారు.

## 24న బొంరాస్‌పేట మండల సర్వసభ్య సమావేశం

**ఎంపిడిఓ పాండునాయక్**

**బొంరాస్‌పేట్, మే 21,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల పరిషత్ అధ్యక్షులు ఆమోదం ప్రకారం మండల పరిషత్ కార్యలయంలో ఈ నెల 24వ తేది బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ పాండునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ బుధవారం 10.30ని..లకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, మండల ప్రాదేశికసభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మండల అధికారులు ఈ సమావేశంకు సకాలంలోహాజరుకావాలని ఆయనకోరారు.

## గ్రామీణ కళలకు పుట్టినిల్లు తెలంగాణ

**కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి**

**కడ్తాల్,మే 21 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో అంతరించిపో తున్న ప్రాచీన కళలను, కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యతను, కళాభిమానాన్ని వెలికి తీయాలని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోశ్రీలక్ష్మి చెన్నకేశవ కళాబృందం మహిళా సభ్యులచే త్వరలో నిర్వహించబోయే గ్రామీణ కళా వేడుకలకు తన వంతుగా 25 వేల రూపాయల చేయూతను అందజేశారు. తరతరాలుగా పూర్వీకులు అందించిన గ్రామీణ కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అదేవిధంగా జానపదాలకు, కవులకు, కళాకారులకు తెలంగాణ పుట్టిని ల్లని సర్పంచ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కవులు, కళాకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటూ ప్రోత్స హిస్తుందని అందుకు కిన్నె మొగులయ్య నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయర్ అలీ, కళాబృందం సభ్యులు సిద్ధిగారి పద్మ, కాళ్ల జంగమ్మ, చెరుకూరి రాములమ్మ, కంబాలపల్లి ప్రేమలత, గుడేపు శ్రీలత, పల్లవి, పందు, రమ్య, స్వాతి, ప్రవళిక పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపైనే విద్యార్థుల అభివృద్ధి

**మొయినాబాద్, మే 21. ప్రభాతవార్త :** విద్యాసంస్థల్లో విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయులపైన ఎంతైన ఉందని పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ యమ మాడబూశి తెలిపారు. మండల పరిధి లోని హిమాయవత్‌నగర్ రెవెన్యూ పరిధిలో పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాలలో 10వ తరగతి సీబీఎస్ఈ బోర్డు ఎగ్జామినేషన్ 2023లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులలో అధిక జీపీఏలు సాధించిన వారిని సన్మానించి వారి తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ యమ మాడబూశి మాట్లాడు తూ.... విద్యార్థులు చక్కగా చదువుకుంటూ క్రమశిక్షణతో వెలిగినప్పు డే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. విద్యాభివృద్దిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కృషితో ఇంటర్నేషనల్ పల్లవి పాఠశా లలో 100శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు.

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాల్సిందే

**- వైఎస్సార్ టీపీ నియోజకర్గ కోఆర్డినేటర్ ఇబ్రహీం**

**- నేడు జరిగే అఖిలపక్ష మహాధర్నాకు వైఎస్ షర్మిల రాక**

**షాద్‌నగర్, మే 21, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రతిపాదించిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించాల్సిందేనని వైఎస్సార్‌టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినే టర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో నేడు షాద్‌నగర్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఆవర ణలో నిర్వహించే మహాధర్నాకు వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ, ప్రొఫెసర్ హరగోపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరవు తున్నారని ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆది వారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన బీజాలు పడ్డాయని, ఇక్కడి ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు పడకుండా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ చేపట్టాలని సంకల్పించారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కొర్రెముల గ్రామ అధ్యక్షుడిగా జంగయ్య

**ఘట్‌కేసర్ రూరల్, మే 21, ప్రభాత వార్త:** కొర్రెముల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీనాయకుడు బైండ్ల జంగయ్య నియమితులైనట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండల పార్టీ అధ్యక్షుడు బైండ్ల జంగయ్యకు పార్టీ నియమా కపు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని నూతనంగా నియమితులైన అధ్యక్షుడ్ని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకుడు పల్లె బాబురావు తదితరులున్నట్లు తెలిపారు.

## పెద్దేముల్ మండలంలో విచ్చలవిడిగా పేకాట !

**...చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు !!**

**పెద్దేముల్, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో పేకాట విచ్చల విడిగా కొనసాగిస్తున్నారు. పేకాట జోరుగా ఆడుతున్న సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని పెద్దేముల్, జనగాం, మంబాపూర్, ఇందూరు, రుక్మాపూర్, గాజీపూర్, గోపాల్‌పూర్, నాగులపల్లి, తింసాన్‌పల్లి, తట్టెపల్లి, అడ్కిచెర్ల తదితర గ్రామాలలో విచ్చల విడిగా పేకాట ఆడుతున్న పట్టించుకునేనాథులే లేరని పలువురు ఆరోపిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చెరువు గట్టు వద్ద, పంట పొలాల పరిసరాలలో జోరుగా పేకాట ఆడుతున్నారు. పేకాట మోజులో పడి సంసారాలు నాశనం చేసుకుంటు వీధిన పడుతున్నారు. ప్రతి నిత్యం సంబందిత అధికారులు పర్యవేక్షించిన పేకాట వైపు దృష్టి సారించడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పేకాట రాయుళ్ల పేకాటకు ఆకర్షితులై సంసారం చిన్నాభిన్నం చెసుకుంటు అధోగతి పాలవుతున్నారు. పేకాట ఆడటానికి డబ్బులు లేకున్న ఇంట్లో ఉన్న సామాన్లను విక్రయించి సంసారాన్ని గుల్లచేసుకుంటున్నారు. పేకాట సమయంలో మద్యం సేవిస్తు ఘర్షణలకు దిగిన సంఘటనలు కోకొల్లలు ఉన్న సంబందిత అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇంతకు ముందు టాస్కఫోర్స్ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేసిన సంఘటనలు మినహ స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసినవి నామమాత్రమేనని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు దృష్టి సారించి పేకాటరాయుళ్ళపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇట్టి విషయమై ఎస్ఐ అన్వేష్‌రెడ్డిని వివరణ కోరేందుకు పోన్ చేసిన ఆయన లిఫ్ట్ చేయలేదు.

## పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ చూపాలి

**కీసర, మేమ21,ప్రభాతవార్త:** పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి అన్నారు. ఆదివారం మండలంలోని గోధుమకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళికలో భా గంగా క్రిష్ణానగర్ కాలనీలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పరిసరా లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాలనీలో పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కోరారు. ఇండ్లలో ఉన్న తడి, పొడి చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బండి వచ్చినప్పుడు విడివిడిగా అందులో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యు లు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత, మహేష్, సామల ప్రేమ్ నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరధ, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం, కో ఆప్షన్ సభ్యులు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు సహకరించాలి: సర్పంచ్

**ఘట్‌కేసర్ రూరల్, మే 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా అవుశాపూర్ గ్రామంలో ప్రజాప్రతినిధులు రోడ్లను ఊడ్చి శ్రమదానం చేశారు. ఆదివారం సర్పంచ్ వై.కావేరి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన రోడ్లను పంచాయతీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ చీపుర్లు చేతబూని రోడ్లను ఊడ్చారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటితో పాటు పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### రిజర్వేషన్లతోనే బహుజనులకు పదవులు

**ఘట్‌కేసర్, మే 21, ప్రభాతవార్త:** ఆదివారం అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 110వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పోచారం మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పత్తెపు రంజిత్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్ల ద్వారా బహుజనులకు పదవులు సిద్దిస్తున్నా యని, సమాజానికి విద్యా, ఆర్థికపరంగా నేతలు సహకరిస్తే భారత రాజ్యాంగ ఫలాలు అందరికి అందుతాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేశారు.

# జిలుకర శ్రీనివాస్ రచన 'విరుద్ధ' ఆవిష్కరణ


'విరుద్ధ' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సుంకిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మీనరసయ్య, ఘంటా చక్రపాణి

**చిక్కడపల్లి, మే 21 ప్రభాతవార్త:**

సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జోక్యంతో జిలుకర శ్రీనివాస్ రచన 'విరుద్ధ' ఉందని వక్తలు పేర్కొన్నారు. హర్యాలి ముస్లీం రచయితల వేదిక ఆధ్వర్యంలో బహుజన మేధావి, ఉద్యమకారుడు, సాహితీ విమర్శకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ రచించిన 'విరుద్ధ'(సాహిత్య ప్రమేయాలు' గ్రంథావిష్కరణ సభ తెలంగాణ పబ్లీక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అధ్యక్షతన ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య హాజరవగా ఈ గ్రంథాన్ని ప్రముఖ రచయిత ప్రొఫెసర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. ఆధునిక, ఆధునికాంతర సాహిత్య తాత్విక సిద్ధాంతాలను లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి జిలుకర శ్రీనివాస్ అని, అలాగే మార్క్సిజం, అంబేద్కరిజం పట్ల అతని ఆలోచనలు ఈ పుస్తకంలో వ్యక్తమయ్యాయని, స్థిరపడిన పఠన పద్ధతులను భిన్నమైన పఠన, విమర్శ పద్ధతిని ఇందులో కనిపిస్తాయన్నారు. ఘంటాచక్రపాణిమాట్లాడుతూ ఇతరులకు అంగీకారంకాని అంశాలు ఈ పుస్తకంలో పొందుపరిచారని అన్నారు. అంతేకాకుండా జిలుకర శ్రీనివాస్ పదునైన విమర్శనలను కూడా చేశారన్నారు.

సాహిత్య, సాంస్కృతిక అంశాలలో ఆసక్తి గల ప్రతి ఒక్కరు చదవదగిన పుస్తకం ఇది అని అన్నారు. తాను అధ్యయనం చేసిన సిద్ధాంత పరికరాలను సాహిత్య, సాంస్కృతిక రంగాలకు అన్వయం చేసే క్రమంలో చూపేనేర్పును ప్రతి ఒక్కరు హర్షిస్తారన్నారు. ఆయన చేసే విమర్శరంగంలో నిర్మోహమాటంగా, నిక్కచ్చితనానికి ప్రతీకగా జిలుకర శ్రీనివాస్ రచనలుంటాయన్నారు. అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, ప్రముఖ రచయిత సామిడి జగన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్ బాలబోయిన, డాక్టర్ పసునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

## విద్యార్థులకు సరస్వతి ఆశీస్సులు ఉండాలి

**-ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్, మే 21, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతి ఆశీస్సులు ఉండాలని తద్వార వారికి మేధా శక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974,75వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో నిర్మించిన సరస్వతి పాలరాతి విగ్రహ ప్రతిష్టను వేద మంత్రాలతో ప్రారంభించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పూర్వవిద్యార్థులు ఈ సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సరస్వతి శ్లోకం చదివి విద్యార్థులకు వినిపించారు. 75 ఏండ్ల వజ్రోత్సవాల కార్యక్రమాలు ఇంకా ముగియ లేదని, ఏడాది పాటు పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధలకు అండగా ఉంటాం : మైనంపల్లి రోహిత్

**పాపన్నపేట, మే 21, ప్రభాతవార్త:** అనాధలకు మైనం సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అండగా ఉంటుందని మైనం సోషల్ సర్వీస్ ఆర్గనేజేషన్ సీఈఓ డాక్టర్ రోహిత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొంపల్లి, కందిపల్లి, లింగాయపల్లి, మల్లంపేట, మొదల్లకుంట, నార్సింగి, మిన్‌పూర్, లక్ష్మీనగర్ గ్రామాల్లో రోహిత్ పర్యటించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన విద్యార్థిని స్వాతిక కుటుంబాన్ని పరామర్శించారు. కందిపల్లి గ్రామంలో ప్రార్థన మందిర నిర్మాణానికి, నార్సింగిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చాకలి రాజు, నీలగిరి దుర్గయ్య, బావిలో పడి తిరిగిరాని లోకాలకు చేరిన నాగేష్, స్వరూప దంపతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. మల్లంపేటలో పంట నష్టపోయిన రైతులకు పరామర్శించారు. మిన్‌పూర్‌లో ఇటీవల మరణించిన 15 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేశారు. మొదల్లకుంటలో ఓ శుభాకార్యక్రమంలో పాల్గొని కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి అధ్యక్షులు బాలాగౌడ్, సర్పంచ్‌లు శ్రీనాథ్, లింగారెడ్డి, మాజీ ఎంపి టిసి సభ్యులు గోపాల్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, సత్యగౌడ్, కిష్టయ్య, రాములు, క్రిష్ణమూర్తి, యువజన నాయకులు పరశురాంగౌడ్ పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ

**-టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి**


రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**హుస్నాబాద్, మే 21,ప్రభాతవార్త :** నవ భారత నిర్మాత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. ఆదివారం 32వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**షాబాద్, మే 21. ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో బీరప్ప, మల్లన్న, కామరా తి దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్థంభ, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం గ్రామంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఆధ్యాత్మికచిం తనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అనంతరం మల్లన్న కళ్యాణం, బోనాలతో ఊరేగిం పుగా వెళ్లి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ కేతనరమేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ్ షెహర్‌లో భాగస్వాములు కావాలి

**కీసర, మే 21,ప్రభాతవార్త :** "మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్" లో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ యూస్, రీ సైకిల్) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో ఆర్ఆర్ఆర్‌ని చెత్తను సేకరించడం జరిగింది. ఈ సందర్బంగా ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల ప్రజలు పిల్లలు వారి చదువు పూర్తయిన లేదా అనవసర పుస్తకాలు ఆర్ఆర్ఆర్ సెంట ర్‌ల వద్ద ఇచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మున్సిపల్ ప్రజలు ఇంట్లోని డ్రై వెస్ట్ సంబంధ వస్తువులైన పుస్తకాలు, అట్టముక్కలు, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు, వాడబడిన బట్టలు, కర్ర వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వడం జరిగింది. ఆర్ఆర్ఆర్ కార్యక్ర మంలో భాగంగా అట్టముక్కలు వంటివి 200 కిలోలు, బట్టలు 100 కిలోలు, ప్లాస్టిక్ వస్తువులు 450 కిలోలు సేకరించడంజరిగిందన్నారు. ఆర్ఆర్ఆర్‌లో అందరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రశాంత్, కౌన్సిలర్లు గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల క్రిష్ణరెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో క్రికెట్ టోర్నమెంట్

**మేడ్చల్, మే 21, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలం లోని గౌడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ యూత్ ప్రెసి డెంట్ విగ్నేశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, రామ్ జట్టు విజేతగా నిలువగా వారికి రూ. 11 వేల నగదు ప్రో త్సాహకాన్ని అందించారు. అదే విధంగా విజేత జట్టుకు గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డిలు ట్రోఫీని అందజే శారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు ప్రశాంత్, బాబుయాదవ్, ప్రసాద్, రాము, నరేష్, అమరేందర్, కార్తిక్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎంపి భరోసా

**వికారాబాద్, మే 21, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేవాడే ఆపద్బాంధవుడు అంటారు. అదే తీరుగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి సైతం ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించి ఆపద్బాంధవుడిలా పేరు గడిస్తున్నా డు. వివరాల్లోకి వెళ్తితే..వికారాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు సుభాన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలు సుకున్న ఎంపీ రంజిత్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని సుభాన్‌రెడ్డి ని పరామర్శించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించా రు. బాధితుడికి, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి నేనున్నాంటూ భరోసా ఇచ్చారు. సుభాన్‌రెడ్డికి అయ్యే వైద్య ఖర్చులు తానే భరిస్తా అంటూ బాధితుడు కుటుంబ సభ్యులకు తెలిపారు.

# క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తా : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, మే 21, ప్రభాతవార్త:** క్రీడలు దినచర్యలో ఒక భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం రౌండ్ ద క్లాక్‌గా ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో జీవిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎంఆర్ జిల్లా స్థాయ వాలీబాల్ టౌర్నమెంట్ ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ, జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

వాలీబాల్ టోర్నీలో ప్రథమ స్థానం లో నిలిచిన జీఎంఆర్ టీంకు రూ.50 వేలు, రన్నర్ గా నిలిచిన టీంకు రూ.30 వేల నగదును ఎమ్మెల్యే అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్‌యాదవ్, నాయకులు ఐలేష్, కృష్ణకాంత్, విశాల్, లోకేష్, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నీకప్పును అందచేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**ఆలయ నిర్మాణానికి రూ. 10 లక్షల విరాళం**

**రామచంద్రాపురం, మే 21, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని ఎంఐజి విద్యుత్ కాలనీలో కొత్తగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రూ. 10 లక్షల విరాళాన్ని ఆదివారం ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు అందచేశారు. భవిష్యత్తులో ఆలయాల అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

**నూతన పోలీసు భవనం పరిశీలన...**

నూతనంగా మంజూరైన కొల్లూర్ పోలీసు ఠాణాను తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్ పరిధిలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, సిఐ సంజయ్, ప్రజాప్రతినిధులతో కలిసి భవనాన్ని పరిశీలించారు. త్వరలో పోలీసు ఠాణాకు శాశ్వత భవనం నిర్మాణంకు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఆలయానికి భోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చిన మహిళలు

## ఘనంగా మహాదేవుని ఉత్సవాలు

**కంగ్టి, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని గాజులపాడ్ గ్రామం మహాదేవుడి నామస్మరణతో మార్మోగుతోంది.గ్రామంలో మహాదేవుని ఆలయాన్ని పునర్ నిర్మాణం చేయడంతో విగ్రహాల ప్రతిష్టాపన, ఆలయ శిఖర కలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వేద మంత్రోచ్చరణల మధ్య ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అఖండ హరినామ పస్తహం, హరినామ స్మరణ, భజనలు, కీర్తనలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయశిఖర కలశ స్థాపన, గ్రామ దేవత మహా దేవుడు, నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని స్వామివారికి నివేదించారు. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.

## పూజలకు హాజరుకావాలని నాగేష్‌కు ఆహ్వానం



నగేష్‌కు ఆహ్వాన పత్రం అందచేస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

**సదాశివపేట, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని మద్దికుంట గ్రామంలో జూన్ 1వ తేదీన రేణుక ఎల్లమ్మ దేవాలయ ధ్వజస్థంభం స్థాపన పూజా కార్యక్రమాలు హాజరుకావాలని బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు నాగేష్‌కు దేవాలయ కమిటీ బాధ్యులు ఆదివారం ఆహ్వాన పత్రికను అందచేశారు. కార్యక్రమాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులుకావాలని దేవాలయ కమిటి బాధ్యులు, గౌడ సంఘంనాయకులు సాదరంగా నాగేష్‌ను ఆహ్వానించారు.

## కౌండిన్య సహకార సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



కౌండిన్య సహకార సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**సదాశివపేట, మే 21, ప్రభాతవార్త:** పట్టణ గౌడ కులస్థుల, యువకుల సమక్షంలో ఆదివారం కౌండిన్య సహకార సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం అధ్యక్షులుగా బుదేరా పెద్ద నర్సింలు గౌడ్, ఉపాధ్యక్షులుగా కనిగెరి ధనంజయ్‌గౌడ్, నల్ల కాశిగౌడ్, ఎర్ర ప్రవీణ్ గౌడ్, కొవూరి నాగరాజుగౌడ్, ప్రధానకార్యదర్శిగా కొవూరి రఘుగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా కొవూరి సత్యనారాయణ గౌడ్, తాటిపల్లి రాఘవేందర్‌గౌడ్, ఎర్ర పాలనేత్రగౌడ్, మద్దికుంట రాకేష్‌గౌడ్, కోశాధికారిగా నాగులపల్లి రాముగౌడ్, కార్యవర్గ సభ్యులుగా నల్ల రఘుగౌడ్, బుదేర గోవింద్‌గౌడ్, కొవూరి రవికిరణ్‌గౌడ్, గౌండ్ల రమేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్, బిజెపి నేతలు



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**కంది, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని ఎద్దుమైలారం గ్రామ సర్పంచ్ కాసాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డి శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు శ్రీనివాస్, రాజేందర్, నాయకులు మణితేజ, సందీప్, ప్రహ్లద్, అంజిరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జడ్‌పిటిసి



నల్ల పోచమ్మ జాతరకు విరాళం అందజేస్తున్న మహేష్‌గుప్త

**శివ్వంపేట, మే 21 ప్రభాతవార్త:** మండలంలోని బిక్యా గ్రామ పంచాయతీ పరిధిలోని నానుతండా, సిత్యాతండా తదితర తండాల్లో జరుగుతున్న నల్ల పోచమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన మహిళలు ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం జరిగింది. ఆదివారం జరిగిన నల్లపోచమ్మ జాతరతో పాటు పోతరాజు విన్యాసాల కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తదితరులు హాజరై అమ్మవారికి పూజలు చేశారు. ఈ ఉత్సవాలకు మహేష్ గుప్త రూ. 10 వేల విరాళం అందజేశారు.కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచి ధనావత్ కిషన్‌నాయక్, రాంచందర్‌నాయక్, కిషన్‌నాయక్, మోహన్‌నాయక్, సురేష్‌నాయక్, షేక్ అలీ, ఖదీర్ పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం**

ఆదివారం మండలంలో పర్యటించిన జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త దొంతి గ్రామంలోని రెండు బాధిత కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీయోద్దీన్, పిట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మే21 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ నేత రఘువీర్‌రెడ్డి ఆదివారం పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఎనగండ్ల గ్రామానికి చెందిన గవ్వల యశోద, కిష్టయ్య దంపతుల కూతురు వసంత, అంసానిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మీ, చంద్రాగౌడ్ కూతురు స్వాతి, వడ్ల వినోద, బ్రహ్మం కూతురు దివ్య వివాహానికి రఘువీర్‌రెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, శక్తికేంద్రం ఇన్‌చారి, సిద్ధిరాంరెడ్డి, ఒగ్గు మహేష్‌యాదవ్, రేవు మల్లేష్ యాదవ్, జనార్ధన్‌గౌడ్, కొత్త నాగేష్, గవ్వల భూమయ్య, గ్రామ బీజేపీ నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల వెంకటేశం, బూత్ అధ్యక్షులు గంగాపురం రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుమ్మరి శివ, శక్తి కేంద్రం సహ ఇంచార్జ్ వడపల్లి రామకృష్ణ, అక్కెమొల్ల చింటూ, పంబలి స్వామి, పంబలి మల్లేశం, వడ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గుమ్మడిదల, మే 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను జిన్నారం ఎంపిపి రవీందర్‌గౌడ్ హాజరయ్యారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి గాంధీ కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు వారి ప్రాణత్యాగాలు చేసి భారతదేశాన్ని కాపాడిన ఘనత కేవలం గాంధీ కుటుంబం వల్ల కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల పెంటారెడ్డి, ఎంపిటిసి గోవర్ధన్‌గౌడ్, మద్ది ప్రతాప్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మల్లేశ్, సాయి, హజామ్ పాషా, యాదగిరి, సందీప్, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**



జహీరాబాద్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వీనీలా నరేష్, నాయకులు జాఫర్, బాబుల్, నరేష్, జహీర్, ఆరబి, నాగిరెడ్డి, రాజు నాయక్, సోహెల్, స్వరాజ్, అభిలాష్, అతీక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ



గవ్వలపల్లిలో సీసీ రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, మే 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి గవ్వలపల్లి గ్రామంలో సిడిపి ద్వారా మంజూరు చేసిన రూ.1 0 లక్షలతో సీసీ రహదారి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు–మన బడి ద్వారా పాఠశాలల అభివృద్ధికి అలాగే పల్లె ప్రగతి ద్వారా గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణనను నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గంగా నరేందర్, నాయకులు యాదవరావు, రాంరెడ్డి, పోచయ్య, రాజాసింగ్, సాన సత్యనారాయణ, రంగారవు, పడాల సిద్దిరాములు, బిక్షపతి, చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, బాబురావు, నర్సింహరెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ సభ్యత్వ భీమా చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం : ఎమ్మెల్యే

**కొల్చారం, మే 21 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని వారి స్వగృహంలో గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన శేఖులు భార్య పోచమ్మ, చింతల చంద్రశేఖర్ భార్య విజయలకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎళ్లవేళలా అండగా ఉంటుందన్నారు. ప్రమాదశాత్తు మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున అందజేసి ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, యాదగిరి, బాధిత కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కో కన్వీనర్‌గా రవి



సోషల్ మీడియా కో కన్వీనర్‌గా నియమక పత్రాన్ని అందిస్తున్న రాజు

**చిన్నశంకరంపేట, మే 21, ప్రభాతవార్త:** భారస పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా బండారు రవి నియామకం అయినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. ఆదివారం బండారు రవికి సోషల్ మిడియా మండల కో కన్వీనర్‌గా నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాకర్ నాయక్, అత్తిలి నాగరాజు, బైండ్ల రాజు, గంట రమేష్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యంత్ర ప్రతిష్ఠా మహోత్సవాలు

**వెల్దుర్తి, మే 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఉమాధర్మ లింగేశ్వర స్వామి ఆలయంలో యంత్ర ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు, చండీ హోమం, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, గ్రామ సర్పంచి శంకర్‌రెడ్డి, రాములు, వెంకటేశంలతో భక్తులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గాలి అనిల్ కుమార్

# ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న భక్తులు

**పాపన్నపేట, మే 21, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కోలాహలంగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. వనదుర్గా భవాని మాతకు ఒడి బియ్యం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులతో అర్చకులు శంకర శర్మ, పార్థివశర్మ, మురళీధర్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తూ పూజలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సిబ్బందితో జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.





పూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**ఝరాసంగం, మే 21, ప్రభాతవార్త:** మండలకేంద్రంలో ఆదివారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ శ్రేణులు జరుపుకున్నారు. ప్రత్యేంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు పెంటయ్య, పట్టణ అధ్యక్షులు సంగన్న, నాయకులు నగేష్, అమృత్, అన్వర్, మున్నాబాయి, భాస్కర్‌రెడ్డి, బిచ్చప్ప, తుకారాం, నర్సింలు, అనిల్, గోపాల్‌రెడ్డి, ఆసరాపల్లి ముస్తాఫా, పి సుధాకర్ రెడ్డి, ఇస్రాహుల్ హక్, కరీముద్దీన్, కుర్షిద్ పటేల్, దత్తు, సిహెచ్ దత్తు, ఎంపి నవాజ్‌రెడ్డి, బుక్కా పాషా, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**



రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న టిపిసిసి నేత నరోత్తం

**జహీరాబాద్, మే 21, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం టిపిసిసినేత వై నరోత్తం ఆధ్వర్యంలో పట్టణంలో కాంగ్రెస్ నాయకులు జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి నేత వై నరోత్తం మాట్లాడుతూ విజన్ 2020తో భారత దేశంలో సాంకేతికత, కంప్యూటరీకరణ, టెలికాం రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఆనాడే పునాదులు వేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, మండల కో–ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, నాయకులు బి మోహన్‌రెడ్డి, హసన్ పర్వాన, చెంగల్ జైపాల్, సునీల్ కుమార్, టీం నరోత్తం అన్న అధ్యక్షులు షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం పదిలం

**ఝరాసంగం, మే 21, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు అన్నారు. గ్రామంలోని ఆయా వార్డులలో గల మురుగు కాల్వలను సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులు దగ్గరుండి పంచాయితీ కార్మికులతో పరిశుభ్రం చేయించారు. గ్రామాల్లోని మురుగుకాల్వలు పరిశుభ్రంగా ఉంటే దోమలు చేరవని, ఫలితంగా డెంట్యూ, మలేరియా లాంటి వ్యాధుల ప్రభలే ఆస్కారం ఉండదని సూచించారు. గ్రామాల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

## సత్యనారాయణస్వామిని దర్శించుకున్న రాజు

**సదాశివపేట, మే 21, ప్రభాతవార్త:** పట్టణంలోని సిద్దాపూర్‌లో భామిని రవికుమార్ గారి నూతన గృహప్రవేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఆదివారం కొనసాగిన గృహ ప్రవేశం, శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం పూజల్లో రాజు పాల్గొని స్వామి వారిని దర్శించుకని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**న్యాల్‌కల్, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామానికి చెందిన బేలూర్ పాండురంగారెడ్డి కుమార్తె వివాహారం ఆదివారం ఘనంగా కొనసాగింది. జహీరాబాద్ పట్టణంలోని ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు మహ్మత్ తన్వీర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్ కుమార్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసరి మచ్చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దీన్, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్, రాజుపాటిల్, భూమారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాండురంగారావు పాటిల్, రఫీయోద్దీన్, వీరారెడ్డి, అమీర్, శఫియోద్దీన్, వెంకటేశం,వైజ్యనాథ్, ఇబ్రాయిల్ బాబి, రాజేందర్‌రెడ్డి, ప్రభు పాటిల్, ముర్తుజా తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు.

**సదాశివపేట మండలంలో...**

**సదాశివపేట, మే 21, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొన్నారు పటాన్‌చెరులోని ఎస్‌విఆర్ గార్డెన్స్‌లో చిట్కుల్ గ్రామానికి చెందిన నీలం మాధవి గోపాల్ దంపతుల కుమార్తె వివాహనం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు పులిమామిడి రాజు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యలకు శుభాకాంక్షలు తెలిపారు.

**రాఘువాపూర్‌లో...**

**న్యాల్‌కల్, మే 21, ప్రభాతవార్త:** మండలంలోని రాఘువాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో టిపిసిసి నేత వై నరోత్తం పార్టీ నేతలతో కలసి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వివు గొండొల్ల సంజీవ్ సోదరుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే...

**శివ్వంపేట, మే21 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కశిని బాలరాజ్, అరుణ దంపతుల కుమారుడి వివాహం ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ఎన్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. నూతన వధూవరులు మిథున్, సరస్వతిల వివాహవేడుకలకు హాజరైన వారు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, శివ్వంపేట మాజీ సర్పంచి స్రవంతి నవీన్‌కుమార్ గుప్త, ముఖ్య నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, వారాల గణేష్, కె.రవీందర్ గౌడ్, గణేష్‌గౌడ్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, కమలయ్యగారి వెంకటేష్, తరిగారి హరికృష్ణ, బిజిలీపురం సత్తయ్య తదతరులు ఉన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

**గుమ్మడిదల, మే 21, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీను నాగమణి కూతురు వరలక్ష్మీ వివాహానికి పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుమారుడు యువ నాయకులు గూడెం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంచు స్వామి, బుద్దుల నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్, అర్జున్, బాలేష్, రమేష్, స్వామి, నాగరాజు, శేఖర్, కృష్ణ, ప్రభాకర్, రామకృష్ణ, వరలక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన మేళా

**కొల్చారం, మే21 ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన బుధవారం విత్తన మేళా, ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంని మండల వ్యవసాయ అధికారి శ్వేత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవగాహ కల్పిస్తారన్నారు. కావున ఆసక్తి గల రైతులు బుధవారం ఉదయం 10 గంటలకు పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంకు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.